# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 473 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.25.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుకగా 78 రోజుల బోనస్ ప్రకటించిన కేంద్రం బోనస్ కోసం రూ.1866 కోట్లు కేటాయింపు. గ్రూప్–C, గ్రూప్–D కేటగిరీలో 10.61 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం. రూ.95 వేల కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం కేబినెట్ ఆమోదం. 30 లక్షల అదనపు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యం. దేశంలో మెడికల్ విద్య విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం. అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లు పెంపు. CSS పథకం–3 కింద 5,000 కొత్త PG సీట్లు. 5,023 అదనపు MBBS సీట్ల మంజూరు. ఒక్కో సీటుకు రూ.1.50 కోట్లు ఖర్చు పరిమితి పెంపు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల ఆధునీకీకరణకు సహాయం. నూతన స్పెషాలిటీ డాక్టర్ల ప్రవేశానికి మార్గం సుగమం. దేశంలో పెరగనున్న స్పెషాలిటీ డాక్టర్ల సంఖ్య.


## ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై కమిటీ వేశాం డిప్యూటీ సీఎం పవన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

ఉన్నతాధికారులు, మత్స్యకారుల ప్రతినిధులు, స్థానిక నేతలతో కమిటీ మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించా: పవన్ నష్టపరిహారం చెల్లింపుపై కమిటీ చర్చిస్తుంది డిప్యూటీ సీఎం పవన్ కమిటీ నివేదిక వచ్చాక ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది పవన్ ఉప్పాడ మత్స్యకారుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా పవన్ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో చర్చిస్తా: డిప్యూటీ సీఎం పవన్

## నేడు 3 జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

పశ్చిమ గోదావరి, కృష్ణా, తిరుపతి జిల్లాల్లో చంద్రబాబు టూర్ పాలకొల్లులో మంత్రి నిమ్మల కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరుకానున్న చంద్రబాబు విజయవాడలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలకనున్న చంద్రబాబు తిరుమలలో శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న చంద్రబాబ రేపు తిరుమలలో AI ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం శ్రీవారి ప్రసాదాలకు మిషన్ ప్లాంట్ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

## గవర్నర్ రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన ఏపీ ముఖ్యమంత్రి నారా లోకేష్



**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , సీఎం చంద్రబాబునాయుడు తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## ఒంటరవుతున్న అమెరికా!

ఐక్యరాజ్య సమితి : ఫ్రాన్స్ సహా పలు దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించిన మరుసటి రోజే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి మరోసారి గాజా విషయమై సమావేశమైంది. గాజా యుద్ధాన్ని ఎలా ముగించాలి, పశ్చిమాసియా ఘర్షణలను ఎలా పరిష్కరించాలనే అంశంపై అమెరికాకు, ఇతర దేశాలకు మధ్య గల భిన్నాభిప్రాయాలు ఈ సమావేశంలో మరోసారి వ్యక్తమయ్యాయి.

గాజా సంక్షోభాన్ని చర్చించేందుకు జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో ఒకరి తర్వాత మరొకరు ఇజ్రాయిల్ సాగిస్తున్న మిలటరీ దాడులు, గాజాలో నెలకొన్న బీభత్స పరిస్థితుల గురించి ప్రసంగించారు.

## విజయవాడ ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ

**ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో దూసుకుపోతోంది.**
**విజయవాడ దేశంలోనే గొప్ప నగరంగా మారుతుంది.**

విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24 విద్య, వైద్యం, టూరిజం రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు వచ్చా. విజయవాడ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి జ్కె ఆంధ్రప్రదేశ్ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్




## చేనేతలకు ప్రోత్సహంపై ఎమ్మెల్యేలతో వర్కింగ్ గ్రూప్

**అవినీతిని అరికట్టడం ద్వారా రూ.200కోట్లు ఆదాచేశాం**
**శాసనసభ్యులంతా వీవర్స్ శాలను అధ్యయనం చేయండి**
**అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్**

**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**



అమరావతి చేనేత సొసైటీలకు కొంతశాతం యూనిఫాం తయారీ ఆర్డర్ ఇచ్చే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు శాసనసభ్యులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. 5వరోజు అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గతంలో ఆప్కోకు ఆర్డర్ ఇస్తే సొసైటీలు సకాలంలో యూనిఫాం సరఫరా చేయలేకపోయారు. చేనేతలను ప్రోత్సహించే అంశంపై గతంలో కూడా పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే ఇందుకోసం స్ట్రక్చరల్ చేంజ్ రావాలి. ప్రభుత్వ టెండరులో సొసైటీలు ఎలా పోటీపడాలనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. దాదాపు 50 నియోజకవర్గాల్లో చేనేతలు ఉన్నారు. యూనిఫామ్ విషయంలో మార్కెట్ ధరల పోటీని ఎలా ఎదుర్కోవాలనే విషయమై సభ్యులందరం కూర్చుని మాట్లాడాలి. ఇందుకోసం నలుగురైదురు సభ్యులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేస్తాం. చేనేత వృత్తిని అందరం కలసికట్టుగా కాపాడాలి, అదే సమయంలో సరైన విధంగా సరఫరా జరిగేలా కూడా చూడాలి. అందరం కలసి చర్చిస్తే శాశ్వతమైన పరిష్కారం లభిస్తుంది. కమిట్ మెంట్ తో చేనేతలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైన బాధ్యత ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వదేశీ గురించి చెప్పారు. ఇందులో చేనేత కీలకమైన పాత్ర పోషిస్తుందని మంత్రి చెప్పారు.

2019–24 నడుమ స్కూలు విద్యార్థులకు యూనిఫాం కొనుగోలులో అవకతవకలు జరిగినట్లు కొన్ని ఫిర్యాదులు అందాయి. దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాం, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెస్ట్ క్వాలిటీతో మంచి ఫ్యాబ్రిక్, డిజైన్ తో విద్యార్థులకు అత్యుత్తమమైన కొత్త యూనిఫాం ఇచ్చాం. గతంలో కంటే డ్యూరబిలిటీ, బ్రీతబిలిటీ ఎక్కువ ఉండే దుస్తులు ఇచ్చాం, బాయ్స్, గర్ల్ కు ఒకే విధమైన యూనిఫాం ఇచ్చాం. పాఠశాల విద్యశాఖలో అయిదేళ్లలో వెయ్యికోట్లు ఆదాచేయాలని అధికారులను ఆదేశించాం. టెండరు విధానం పారదర్శకంగా నడిపించాలని చెప్పాం. దీంతో గతఏడాది సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట విద్యార్థులకు అందించే కిట్స్, గుడ్లు, చిక్కీలలో రూ.200 కోట్లు ఆదా చేశాం. ఇదే విధానాన్ని అమలుచేసి అయిదేళ్లలో రూ. వెయ్యికోట్లు ప్రభుత్వ ఖజానాకు ఆదా చేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

చేనేతలను ప్రోత్సహించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో నిర్మాణాత్మకంగా కృషి చేస్తున్నాం. మంగళగిరిలో వీవర్స్ శాల ద్వారా చేనేత కార్మికులకు 40నుంచి 50శాతం ఆదాయం పెంచామని మంత్రి లోకేష్ చెప్పారు. డిజైన్లు, మార్కెటింగ్ పై టాటా టనేరాతో ఒప్పందం చేసుకున్నాం. మా వంతుగా చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నాం. గౌరవ సభ్యులు సమయం ఉన్నపుడు వీవర్స్ శాలను సందర్శించాలి. చేనేతలకు మెరుగైన ఉపాధి,ఆదాయంవచ్చేలామార్కెట్‌లింక్ చేసే అంశాన్ని అధ్యయనం చేయాలి. మేంమూడున్నరేళ్లుగావీవర్స్ శాల ద్వారాచేనేతల ఆదాయంపెంచే ప్రయత్నం చేస్తున్నాం. అయిన ప్పటికీ ఈ వ్యవస్థలో ఇంకా దళారులు ఉన్నారు, చేనేతలను కాపాడుకునేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక అమలుచేయాల్సి ఉంది. చేనేతలు వృత్తిపరంగాఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు.




# వైన్స్ షాపులలో గౌడ్ లకు 25% కేటాయించాలి

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం.తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో గౌడ గీత కార్మికులకు వైన్స్ షాపులలో గత ప్రభుత్వం కేటాయించిన 15% షాపులను 25% కు పెంచి కేటాయిస్తామని ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని, షాపులను వ్యక్తులకు కాకుండా గౌడ గీత సొసైటీలకు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన గీత కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం ప్రమాదవశాత్తు తాటి చెట్ల పైనుండి కిందపడి మృతి చెందిన,గాయపడిన 710 కుటుంబాలకు 12 కోట్ల ఎనిమిది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాలు మంజూరై రావాల్సి ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల బాధిత గీత కార్మిక కుటుంబాలు చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.గీత సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించి నీరా,తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలని మహేష్ గౌడ్ కోరారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు నారాయణ గౌడ్,వెంకప్ప గౌడ్,రవి గౌడ్,నరసింహా గౌడ్,సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి. బి.ఆర్.ఎస్ పార్టీ ధర్నా

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు,రైతు బీమా మరియు రైతులకు యూరియా,అందించడంలో పూర్తిగా విఫలమైన సందర్భంగా అట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం. నారాయణపేట జిల్లా కృష్ణ మండలం టైరోడ్ కూడలిలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బి.ఆర్.ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా నడుచుకున్న ప్రతి ప్రభుత్వం కూలిపోయిందని,బిఆర్ఎస్ హయంలో మాత్రమే రైతులకు అనుకూలంగా యూరియా లభించిందని ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం కూలిపోయే రోజు అతి దగ్గరలోనే ఉందని పేర్కొన్నారు.ఈ ధర్నా ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు,తధానంతరం కార్యక్రమానికి నియోజకవర్గ రైతులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,మగానూర్ మండలం అధ్యక్షులు ఎల్లారెడ్డి, కృష్ణ మండలం నాయకులు శివ పాటిల్,పెద్ద అశోక్ గౌడ్,మాజీ సర్పంచ్ శివప్ప,మాజీ సర్పంచ్ రామకృష్ణ,మాజీ సర్పంచ్ అమ్రేష్,శంకరప్ప,సురేష్,బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 29న ఓల్డ్ఆర్సీపురంలో సద్దుల బతుకమ్మ

**-బతుకమ్మ వేడుకలపై చర్చిస్తున్న బీఆర్ఎస్ నేతలు**
**-రాజేశ్వర్రెడ్డి, కుమార్ గౌడ్..**



రామచంద్రాపురం: సెప్టెంబర్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఆర్సీ పురం డివిజన్లోని ఓల్డ్ ఆర్సిపురం లో 29న సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్రెడ్డి, కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం ఓల్డ్ ఆర్సిపురం లోని చెరువు కట్టపైన ఉన్న పోచమ్మ ఆలయం ఆవరణంలో వివిధ పార్టీల నాయ కులు, గ్రామస్తులతో సమావేశమై బతుకమ్మ వేడుకల తేదీని ఖరారు చేశారు. ఈ కార్యక్ర మంలో రాజయ్యగౌడ్, శ్రీను, భాస్కర్, జా నీ, నవీన్ గౌడ్, కిరణ్ గౌడ్, సంపత్ గౌడ్ తది తరలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ.డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా జనసేన పార్టీలో చేరికలు



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణ జిల్లా

మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రంలో తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన నాయకత్వం ఆయన నీతి నిజాయితీ ఆయన నాయకత్వ పటిమ దేశం పైన చూపిస్తున్న గౌరవం అన్ని మతాలను గౌరవిస్తూ హిందూమతాన్ని కాపాడుతూ సనాతన ధర్మ రక్షకుడు గా రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని అభివృద్ధి పథం లో నడవాలని తపన పడే వ్యక్తి కోసం జనసేన పార్టీలోకి సాయి కిరణ్ గౌడ్ చొరవ తో స్వచందంగా పార్టీ లో చేరారు పార్టీ లో చేరినవారు నరసింహ ,నరేష్ ,రాము ,వెంకటేష్ భాస్కర్ ,ఎం రాము ,నర్సిములు ,చందు, మహేష్, రాము ,డి మహేష్ తదితరులు పార్టీ కండువా వేసుకున్నారు. జనసేనపార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున మక్తల్ నియోజక వర్గం లో జనసేన పార్టీ లో చేరుతున్నారు ఎందుకంటే మా ఆరాధ్య దైవం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆయన దేశం ప్రధాని మెచ్చిన నాయకుడు ఎంతో సేవాగుణం ఆపద లో ఉన్న వాళ్లను ఆదుకోవడం రాజకీయం అంటే డబ్బే కాదు డబ్బు లేకుండా రాజకీయం చేయొచ్చు అని చేసి చూయించిన వ్యక్తి యువతరాన్ని తనను నమ్ముకుని ఉన్నవాళ్లను గొప్ప నాయకులను తయారు చేయాలని గట్టి సంకల్పంతో ఉన్న వ్యక్తి సామాన్యుడు కూడా రాజకీయనాయకుడు అవ్వొచ్చు అని నిరూపించిన వ్యక్తి అలాంటి వ్యక్తి వెనకు ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నందుకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నాడు. రానున్న రోజుల్లో తెలంగాణ ఇటు మక్తల్ నియోజకవర్గం లో కూడా జనసేనపార్టీ బలోపేతం అవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రామన్ గౌడ్ ,గౌడి బాల్ రెడ్డి , భీమేష్ ,భీమషే, పరుశురాం ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నుండి రూ.60 వేలు ఆర్థిక సహాయం



నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి

జిల్లా కీసర మండల్ నాగారం సెప్టెంబర్ 24 ఎలిమినేటి రంగారెడ్డి అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.60,000/- ఆర్థిక సహాయం అందింది. ఈ చెక్కును మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, సురేష్ స్వయంగా రంగారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు అవసరమైన సమయంలో గొప్పగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారు హామీ ఇచ్చారు.

# మక్తల్. బస్ స్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్తో తనిఖీలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట

జిల్లా మక్తల్ మండల కేంద్రంలో. బస్టాండ్లో దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రజల ఆస్తి రక్షణ, దొంగతనాల నివారణ కోసం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరి అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ ఉపయోగించి తనిఖీలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ప్రజలు సురక్షితంగా ఉండేలా పోలీసుల చర్యలు కొనసాగుతాయన్నారు.

# ఏకాశీల కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఏకాశీల జూనియర్ కళాశాలలో నానబియ్యం బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక వాతావరణంలో ఎంతో ఆనందంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పూల బతుకమ్మలను అలంకరించారు. పాటలు పాడుతూ,సంప్రదాయ ఆటపాటలతో ఆనందాన్ని పంచు కున్నారు.ఈ సందర్భంగా ఏకాశీల గ్రూప్ చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించి, మన సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను కొత్త తరానికి చేరవేయాలనిపిలుపునిచ్చారు. క్యాంపస్ అంతటా పూల పరిమళాలతో, ఆనందోత్సాహాలతో నాలుగవ రోజు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి.

ఈ కార్యక్రమంలో ఏకాశీల డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి మరియు అధ్యాపకులు, ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరాగాంధీకి కృతజ్ఞత నివాళులు అర్పించిన లంబాడి- జెఏసి

**ఈనెల 31 వరకు ఇందిరాగాంధీ గారి స్మరోత్సవ దినాలు జరుపుకోవాలి.**





తెలంగాణలోని లంబాడీలను గిరిజన జాబితాలో చేర్చడానికి విశేష కృషి చేసిన ఆనాటి దేశ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కి లబడీలు రాజ్యాంగబద్ధంగా గిరిజన జాబితాలోకి వచ్చి నీటితో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ లోని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గ్రేటర్ వరంగల్ లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్. జేఏసీ ) సమావేశమై శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈసందర్భంగా గ్రేటర్ వరంగల్ లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భూక్య మోతిలాల్ నాయక్, కన్వీనర్ బానోత్ నవీన్ నాయక్, కన్వీనర్ జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వంలోనే యావత్తు గిరిజన జాతికి ఎనలేని లబ్ధి చేకూరిందని తెలంగాణలోని గిరిజనులందరూ ఎంతో కొంత అభివృద్ధి లోకి వచ్చారంటే నాడు లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడమే కారణమని చెబుతూ వారిని స్మరించి నివాళులర్పించారు. కొంతకాలంగా శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని గిరిజన వ్యతిరేకులు వ్యతిరేకించడాన్ని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించారు. ఈనెల 31 వరకు శ్రీమతి ఇందిరా గాంధీ గారి సేవలను కొనియాడుతూ ఎక్కడికక్కడ లంబాడి బిడ్డలు పూలమాలు వేసి నివాళులర్పించే కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ సమన్వయకర్తలు గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, సమ్మయ్య రాథోడ్, అజ్మీర వెంకట్ నాయక్, మరియు గ్రేటర్ వరంగల్ కో కన్వీనర్స్ అమ్ముగోత్ సుధాకర్ నాయక్, లావుడియా రవి నాయక్, భుక్య సిద్దు నాయక్, లావుడియా రాజు నాయక్, బానోత్ ఈర్య నాయక్, బాదావత్ ప్రదీప్ నాయక్, ధరావత్ రాము నాయక్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జిల్లా తహసీల్దార్ల యూనియన్ సభ్యులు నిర్వహించారు.





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 24 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. బతుకమ్మ ప్రకృతి పండుగ ప్రకృతిలో దొరికే గునుగా తంగేడు తీరు రుద్రాక్షాలు బంతి చామంతి తీరొక్క పూలతో తీరు తీరు బతుకమ్మను పేర్చి అవే పువ్వులను నీటిలో వేసే ప్రకృతి పండుగ ఇది పర్యావరణాన్ని కాపాడే పండుగ ఈ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జిల్లా తహసీల్దార్ల యూనియన్ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఎస్ డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతి లు పాల్గొన్నారు. నాల్గవరోజైన బుధవారం నాన బియ్యం బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.

తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. జిల్లాలోని తహసీల్దర్లందరు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో ఉత్సహంగా బతుకమ్మను ఆడారు....

# తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

తాళ్లరేవు : మండలంలోని శాంతమూల గ్రామంలో రూ.28 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాంతమూల నుంచి మంజేరు వంతెన వరకు రూ.25 లక్షలు, పటవల గ్రామంలో పైపులైన్ నిమిత్తం మరో రూ.3 లక్షలను మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించినట్లు ఎంపిపి తెలిపారు ఈ పైపులైన్ నిర్మాణం ద్వారా పటవల గ్రామానికి అవసరమైన తాగునీరు సరఫరా అవుతుం దన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు భజన సత్తిబాబు, మంజేరు డిసి వైస్ చైర్మన్ కొత్తూరు కాశీశ్వరుడు, నడింపల్లి వినోద్, దంగేటి అన్వేష్, వాసంశెట్టి గోవిందు, బోనం శ్రీనివాస్, గండుపల్లి శ్రీను, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ సుకీర్తి పాల్గొన్నారు.

# పట్టపగలే దారుణ హత్య

సత్తెనపల్లి టౌన్ : పట్టపగలే దారుణ హత్యతో సత్తెనపల్లి పట్టణం ఉలిక్కిపడింది. గురువారం జరిగిన ఘటనపై పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని కంబాలబావి వద్ద నివాసం ఉంటున్న ఆదాంషఫీ కుమార్తె అయిన అయిషాతో అదే వార్డుకు చెందిన కార్డు డ్రైవర్ షేక్ మస్తాన్(32)తో ఐదేళ్ల కిందట వివాహమైంది. కొంతకాలానికి వీరిమధ్య వివాదాలు వచ్చి కోర్టు కేసుల వరకూ వెళ్లింది. విడాకులు తీసుకునేందుకు రెండు నెలల కిందట పెద్దల సమక్షంలో ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చారు. అయితే మస్తాన్పై అయిషా సోదరుడు షేక్ కరీముల్లా కక్ష పెంచుకున్నారు. గురువారం ఉదయం మృతుడు మస్తాన్ స్థానిక లక్ష్మి టాకీస్ సినిమా హాల్ వద్ద హెూటల్లో టీ తాగుతుండగా కరిముల్లా హఠాత్తుగా కత్తితో విచక్షణా రహితంగా దాడికి దిగాడు. తీవ్ర గాయాలపాలై రక్తపు మడుగులో పడిపోయిన మస్తాన్ను కొందరు స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతిచెందాడు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐకి మొక్కల బహుమతి

**అభినందించిన ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్**



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రకృతి హరిత దీక్ష నిరంతరం మొక్కలు నాటడం, ప్రముఖులకు మొక్కలను బహుమతిగా అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలో బుధవారం కొత్తగూడెం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్‌కు మొక్కలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుతూ.. ప్రతి ఒక్కరు ఏదైనా శుభకార్యం నాడు మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తున్న కెయన్. రాజశేఖర్ మరియు ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ లను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు కోట్టూరి నూర్వి రాజశేఖర్, ఏటీఈసీ జిల్లా అధ్యక్షుడు, ప్రకృతి ప్రేమికుడు మాలోత్ బాలునాయక్ పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ద్రోహం... ప్రభుత్వంపై జేఏసీ తీవ్ర విమర్శలు

**26న కొత్తగూడెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద భారీ ధర్నా: మల్లెల రామనాథం,భూక్యా రమేష్ పిలుపు**



నివాస్ న్యూస్ కొత్తగూడెం

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి ద్రోహం చేసిందని, కేవలం రూ. 500 పెంపుతో చేతులు దులుపుకుందని జేఏసీ నాయకులు మల్లెల రామనాథం, భూక్యా రమేష్ (సిఐటియు) తీవ్రంగా విమర్శించారు. బుధవారం జరిగిన జేఏసీ సమావేశంలో వారు మాట్లాడుతూ..లాభాల బోనస్‌లో కనీసం రూ. 20,000 ఇవ్వకపోతే పోరాటం ఆగదని, దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 26న కొత్తగూడెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద భారీ ధర్నా చేపట్టాలని కార్మికులను పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన 6395 కోట్ల రూపాయల లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కీలకమని, కానీ వారికి న్యాయం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ చట్టం ప్రకారం కనీసం 20 శాతం బోనస్ ఇవ్వాల్సి ఉంటుందని, దాంతో ప్రతి కార్మికుడికి 20 వేల రూపాయలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క వంటి నేతలు ఒకప్పుడు హామీలు ఇచ్చి ఇప్పుడు నోరు మెదపకుండా కూర్చోవడాన్ని జేఏసీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. "గత సంవత్సరం పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలకు ఈ సంవత్సరం తద్దినాలు పెట్టాలా?" అని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం వెంటనే లాభాల వాటాను పునఃసమీక్షించి, జి.ఒ.తోపాటు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే, గతంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పడిన విరక్తి ఇదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై పడుతుందని హెచ్చరించారు.

# అమరావతి ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం కాంట్రాక్ట్ విషయంపై చర్చ.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24

యూనిఫాం కాంట్రాక్ట్ చేనేతలకు ఇవ్వాలని గతంలో ప్రయత్నాలు చేశాం. చేనేత ద్వారా పూర్తిస్థాయిలో యూనిఫాంలు ఇవ్వడం వీలు కావడం లేదు. ఆప్కో వంటి సంస్థ కూడా యూనిఫాం విషయంలో చేతులెత్తేసింది. గతంలో కంటే నాణ్యమైన వస్త్రాన్ని యూనిఫాం కోసం వాడుతున్నాం. చేనేతల ఆదాయం పెంచేందుకు మంగళగిరిలో వీవర్స్‌శాల ఏర్పాటు. కొత్త డిజైన్లు, బ్రాండిరగ్, ప్రమోషన్ దిశగా చర్యలు చేపట్టాం మంత్రి నారా లోకేష్‌లి

# మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రజట్టులో మంచి స్థానాలను సాధించాలి

**మహబూబాబాద్ జిల్లా జట్లు విజేతలుగా నిలవాలి...**
**కురవి వీరన్న ఆలయంలో జిల్లా జట్ల ప్రత్యేకపూజలు**
**టియుడబ్ల్యూజే (ఐజేయు)మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి సిహెచ్ శ్రీనివాస్**



కురవి సెప్టెంబర్ 24(నివాస్ న్యూస్)

రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో మహబూబాబాద్ జిల్లా జట్లు విజేతలుగా నిలవాలని, మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రజట్టులో మంచి స్థానాలను సాదించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా బాలుర, బాలికల కబడ్డీ సబ్ జూనియర్ జట్ల కోచింగ్ క్యాంప్ కురవిలో ముగిసింది. ఈ.. సందర్భంగా కురవిలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి ఆలయంలో బుదవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా జట్లు మంచి ఫలితాలు సాధించాలని అర్చకులు ఆశీస్సులు అందజేసారు. అనంతరం టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... మట్టిలో మాణిక్యాలను వెలికితీసినట్లుగా, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసి, మెరుగైన శిక్షణను అందించి, రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకువెళుతున్న మహబూబాబాద్ జిల్లా కబడ్డి అసోసియేషన్ ను ప్రత్యేకంగా అభినందించారు. మీ..కృషి ఫలితంగా అనేకమందికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, శ్రమను, ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా కబడ్డీ అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రతిఒక్కరూ అభినందించి తీరాల్సిందే అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి క్రీడాకార్యక్రమాలు కురవి మండలకేంద్రం వేదిక కావాలని కోరారు. రాష్ట్రస్థాయి జట్టులో మన జిల్లా క్రీడాకారులు స్థానం సంపాదించాలని, వారిని ఘనంగా సన్మానించుకుందా మని శ్రీనివాస్ అన్నారు. రెండు జట్ల నుంచి 28 మంది బాల, బాలికలు నిజామాబాద్ జిల్లా మక్తల్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు కురవి వీరన్న ఆశీస్సులు తీసుకుని బయలుదేరారు. ఈ.. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సంద వీరన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గుమ్మళ్ళ సురేందర్, మేక దామోదర్ రెడ్డి, కోచ్ లు నూకల అన్వేష్, అఖిల్, వ్యాయామ ఉపాధ్యాయులు చాంప్లానాయక్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రాజకీయ జీవితం ముగిసినట్టే: గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**జగన్‌పై ఉన్న అవినీతి, ఈడీ కేసులు తుది దశకు చేరాయన్న బుచ్చయ్య చౌదరి**
**తాడేపల్లి ప్యాలెస్‌లో బూతుల పండుగ నిర్వహించారని విమర్శ**
**ప్రజలివ్వని ప్రతిపక్ష హోదా కోసం జగన్ ఆరాటపడుతున్నారని మండిపాటు**




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ రాజకీయ జీవితం చరమాంకానికి చేరుకుందని, ఆయనపై నమోదైన అవినీతి, ఈడీ కేసులు తుది దశలో ఉన్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

అవినీతి ఆరోపణలతో 16 నెలల పాటు జైలు జీవితం గడిపిన వ్యక్తి ఇప్పుడు బయటకొచ్చి పుష్కరోత్సవాలు జరుపుకుంటున్నారని గోరంట్ల ఎద్దేవా చేశారు. "జగన్‌పై ఉన్న కేసుల విచారణ చివరి దశకు చేరుకుంది. ఈ కేసుల్లో ఆయనకు ఇంకెన్నేళ్లు జైలు శిక్ష పడుతుందోనని అనిపిస్తోంది" అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఇష్టానుసారంగా దోచుకుని, అవినీతికి పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు.

సామాజిక మాధ్యమాల్లో అసభ్య పదజాలాన్ని వ్యాప్తి చేసేందుకే తాడేపల్లి ప్యాలెస్‌లో 'బూతోత్సవం' నిర్వహించారని బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించి, ఇవ్వని ప్రతిపక్ష నేత హోదా కోసం జగన్ పట్టుబట్టడం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. 'ఒక్క అవకాశం' అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచారని, అయితే ప్రజలు మళ్లీ మోసపోయేంత అమాయకులు కాదని స్పష్టం చేశారు.

కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంటే ఓర్వలేక, వైసీపీ నేతలు పనిగట్టుకుని బురద చల్లే కార్యక్రమం పెట్టుకున్నారని ఆరోపించారు. వైసీపీ నేతల మాటలను ప్రజలు విశ్వసించడం ఎప్పుడో మానేశారని, ఈ నిజాన్ని ఆ పార్టీ నేతలు ఇప్పటికైనా గ్రహించాలని బుచ్చయ్య చౌదరి హితవు పలికారు.

# అహ్మద్ గూడలో కార్డెన్ సెర్చ్ - 50 బైక్‌లు, కారు, ఆటోలు స్వాధీనం









నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ అహ్మద్ గూడా మేడ్చల్ జిల్లా, సెప్టెంబర్ 24: మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడలో పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 50 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఈ చర్యలో నలుగురు పాత నేరస్థులను గుర్తించారని పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి మాట్లాడుతూ, "కార్డెన్ సెర్చ్ నిర్వహించడం వెనుక ఉద్దేశ్యం – మన మధ్య మంచివారు ఉన్నారా, చెడ్డవారు ఉన్నారా అన్నది తెలుసుకోవడం. సరైన పత్రాలు లేని వాహనాలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నాం. వాహన యజమానులు సంబంధిత డాక్యుమెంట్లు చూపించి తమ వాహనాలను పోలీస్ స్టేషన్ నుండి తిరిగి పొందవచ్చు" అని తెలిపారు.కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, పలువురు సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# సర్వేయర్లు ఆర్ ఐ లు తస్మాత్ జాగ్రత్త?

**-కబ్జాదారుల ప్రలోభాలకు లొంగకండి**
**-బంగారు భవిష్యత్తుకు అవినీతి మకిలి అంటించుకోకండి**
**-కళ్ళు మూసుకుని పాలు తాగుతున్న పిల్లులు.**

అమీన్పూర్ సెప్టెంబర్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను ఆక్రమించి వాటిని హస్తగతం చేసుకునే క్రమంలో ఆర్ ఐ సర్వేయర్లను ప్రసన్నం చేసుకొని వారికి భారీ ఎత్తున ముడుపులను ముట్ట చెబుతామంటూ ప్రలోభాలకు గురిచేసి కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి జరుగుతున్న ప్రయత్నంలో పక్కనున్న పట్టా నెంబర్లు వేసి ప్రభుత్వ భూములను కొల్లగొట్టేందుకు వేసిన ప్రణాళికలో భాగంగా రెవెన్యూ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి పావులుగా వాడుకుంటున్నారని స్థానికంగా వినపడుతున్న వాదన.




**తస్మాత్ జాగ్రత్త**

అక్రమార్కులు ప్రభుత్వ భూములను కొల్లగొట్టే ప్రణాళికలో మీరు భాగస్వాములు కావద్దని వాళ్ల తాయిలాలకు లొంగితే ఉన్నత పదవులు అధిరోహించవలసి ఎంతో భవిష్యత్తు ఉన్న జీవితాలకు అవినీతి మకిలి అంటించుకోవద్దని ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై చట్టపరమైన చర్యలను చేపట్టి అంకితభావంతో వృత్తి పట్ల నిబద్ధతతో ఉండాలని సామాజికవేత్తల అభిప్రాయం.

# కీసర లో ఘనంగా శ్రీ దేవి దసరా శరన్నవరాత్రులు పూజలు

**3 వ రోజు అన్నపూర్ణా దేవి అలంకరణలో దర్శనమించిన అమ్మ వారు**
**భక్తులకు అన్న ప్రసాద వితరణ...**
**3వ రోజు అమ్మవారి పూజ కార్యక్రమంలో భాగంగా కీసర గ్రామస్తులు**
**సింగోజి నర్సింహా చారి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.**





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సెప్టెంబర్ 24 కీసర గ్రామ మండపంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా భవాని అమ్మవారు 3వరోజు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి విగ్రహంను నవరాత్రత్రోత్సవల్లో భాగంగా దాత అయిన కానుకుర్తి కృష్ణ బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం పర్యవేక్షకులు బెలిదే రమేష్ గుప్త సౌజన్యంలో గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ రాత్రుల్లో భాగంగా కీసర కల్యాణ మండపంలోని అమ్మవారిని 3వరోజు పూజా కార్యక్రమంలో భాగంగా శ్రీ అన్నపూర్ణ దేవిగా అవతార మెత్తించారు. ఉదయం,

సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని గ్రామ పురోహితులు బబ్లు తెలియచేశారు. సుమారు పది సంవత్సరాల నుండి కీసరలో శ్రీ దుర్గా భవాని నవరాత్రోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24

దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (PLB) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## విజయవాడ ఉత్సవ్‌లో 250కు పైగా ఈవెంట్స్ జరుగుతున్నాయి




**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

విజయవాడ ఉత్సవ్‌లో వేలమంది కళాకారులు పాల్గొంటున్నారు. పర్యాటకరంగ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగం. కళలను రక్షించుకోవాలి అందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్

## వెయ్యితో టికెట్టు దేశాన్ని చూపెట్టు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

మహానగరంలో ఓమూల నుంచి మరో మూలకు క్యాబ్ బుక్ చేసుకుంటే వెయ్యి రూపాయలపైనే ఖర్చు. అంతే మొత్తంతో ఒక రైలు టికెట్ కొంటే..ఎన్నో రాష్ట్రాల గుండా ప్రయాణించొచ్చు. కొత్త అనుభవాలు, సరికొత్త పరిచయాలను సంపాదించుకోవచ్చు! వివిధ రకాల భాషలు మాట్లాడేవారిని.. విభిన్న సంస్కృతులను చూడొచ్చు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రయాణించే రైలు ఒకటైతే.. చర్లపల్లి నుంచి అస్సాం రాష్ట్రానికి వెళ్లేది మరొకటి.

## మంత్రి రామానాయుడు కుమార్తె వివాహానికి హాజరైన చంద్రబాబు దంపతులు



**పాలకొల్లు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు సీఎం చంద్రబాబు , భువనేశ్వరి , మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. వధూవరులు శ్రీజ, దుర్గా హరిహర సాయి పవన్ కుమార్ లను ఆశీర్వదించారు.

## సీఎం చంద్రబాబుకు సీఐ లీగల్ నోటీసులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

వైఎస్ వివేకా హత్య కేసు సమయంలో పులివెందుల సీఐగా శంకరయ్య హత్యకు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేశారని చంద్రబాబు దురుద్దేశపూర్వకంగా ఆరోపణలు చేశారంటూ ఈనెల 18న సీఎం చంద్రబాబుకు నోటీసులు పంపిన సీఐ శంకరయ్య అసెంబ్లీలో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ తన ప్రతిష్ఠకు భంగం కలిగించినందుకు రూ.1.45 కోట్ల పరిహారం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్న సీఐ శంకరయ్య.

## మెరుగైన సేవలు అందించండి : కలెక్టర్

గరివిడి/చీపురుపల్లి :సచివాలయ సిబ్బంది సకాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం గరివిడి మండలం కొండపాలెం సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను పరిశీలించి సిబ్బంది సమయానికి విధుల్లో హాజరై, ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైద్య విభాగంపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, వ్యాక్సినేషన్లు, ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా అందించాలన్నారు.

## ఏపీ శాసనమండలి నుంచి వైసీపీ సభ్యుల వాకౌట్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ విగ్రహాలను అనుమతిలేకుండా ఏర్పాటు చేశారన్న టీడీపీ సభ్యుల టీడీపీ సభ్యుల వ్యాఖ్యలపై వైసీపీ అభ్యంతరం నిరసనగా మండలి నుంచి వాకౌట్ చేసిన వైసీపీ

## అమరావతి పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన ఏపీ హైకోర్టు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరిన జగన్. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు హైకోర్టు ఆదేశాలు. తదుపరి విచారణ అక్టోబర్ 4కు వాయిదా వేసిన హైకోర్టు.

## అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు న్యాయంచేస్తాం-జగన్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

కార్యకర్తల కారణంగానే 40 శాతం ఓట్ బ్యాంక్ కార్యకర్తలకు నాయకులు దగ్గర కావాలి-జగన్ నియోజకవర్గ స్థాయిలో అనుబంధ సంఘాలు సంక్రాంతి నుంచి కార్యకర్తలకు ఐడీ కార్డులు ప్రతి కార్యకర్త డేటా ఆఫీస్‌లో ఉంటుంది కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్ లాంచ్-జగన్ ఎవరికి అన్యాయం జరిగినా ఫిర్యాదు చేయండి ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయిస్తాం ఎక్కడ ఉన్నా.. వాళ్లను తీసుకొచ్చి శిక్షిస్తాం ఇప్పుడు వాళ్లు రెడ్‌బుక్ అంటున్నారు డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తా-వైఎస్ జగన్

## ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది మావోయిస్టుల లొంగుబాటు



**చతిస్గడ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

దంతెవాడ ఛత్తీస్‌గఢ్‌లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. మొత్తం 71 మంది మావోయిస్టులు దంతెవాడ జిల్లాలో లొంగిపోయినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. వీరిలో 30 మందిపై.. దాదాపు రూ.64 లక్షల రివార్డు ఉన్నట్లు సమాచారం.

# 2 కోట్ల పది లక్షలు దొంగతనం కేసు ఛేదించిన నెల్లూరు పోలీసులు, సొమ్ము రికవరి

## డ్రైవర్ గా పనిచేస్తూ యజమాని వద్ద 2 కోట్ల 10 లక్షలు ఎత్తుకెళ్లిన మహేష్ నాయక్ అనే వ్యక్తి

**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**



నాలుగు సంవత్సరాల నుండి డ్రైవర్ గా నమ్మకంగా పని చేస్తూ, వక్రబుద్ధిని ప్రదర్శించిన డ్రైవర్ మహేష్ తన యజమాని వద్ద 2,10,00,000/- దొంగిలించాడు దీనిపై బాధితులు ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులను అరెస్ట్ చేసిన నెల్లూరు పోలీసులు..

అభివృద్ధి చెందిన సాంకేతికత ఆధారంగా ఏ నేరస్తులు తప్పించుకోలేరు.. నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి-యస్.పి.

యస్.పి. ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలతో సాంకేతికత ఆధారంగా గుర్తించిన పోలీసులు.

ఎంతో సూక్ష్మంగా దర్యాప్తు చేసి, చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిని పట్టుకొన్న పోలీసులు

కేసు వివరాలు : Cr.No.166/2025, U/s 306, 317(2) బి ఎన్ ఎస్ బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ నెల్లూరు టౌన్

ముద్దాయిల వివరములు

1. మహేష్ నాయక హెచ్ ఎస్ తండ్రి సోమా నాయక, వయసు 30 సంవత్సరాలు, కులం - ఎస్ టి (నాయక), ఊరు 1వ వీధి, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, హెల్లరే గ్రామం, నంజనగూడ తాలూకా, మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం
2. సన్ననాయక రమేష్, తండ్రి సన్ననాయక, వయసు 27 సంవత్సరాలు, కులం- ఎస్ టి (నాయక) ఊరు. యలచేగేరె గ్రామం, కసబహ పోస్టు, నంజనగూడ తాలూకా, మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం
3. బసవరాజ్ భరత్ తండ్రి బసవ రాజు, వయసు 29 సంవత్సరాలు, కులం -కురుమ, ఊరు హౌస్ నెం.27, అంజనేయ స్వామి ఆలయం సమీపంలో, బలిజాజి, హెర్సగట్ట, బెంగళూరు నగరం, కర్ణాటక రాష్ట్రం.
4. సోమా నాయక S/o మధ నాయక, వయసు 60 సంవత్సరాలు, కులం - ఎస్ టి (నాయక), ఊరు. 1వ వీధి, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, హెల్లరే గ్రామం, నంజనగూడ తాలూకా, మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం.

దొంగలించబడిన సొత్తు:
నగదు రూ.2,10,00,000/-

స్వాదీన పరచుకున్న సొత్తు వివరాలు:
నగదు : రూ.2,06,29,000/-
మారుతి షిఫ్ట్ కారు నెం : 1.KA 18 N 3994 2. KA 03 AN 4275
మారుతి సుజుకి ఎర్టిగా కారు నెం : కే ఏ 05 ఏ క్యూ 5610

నెల్లూరు జిల్లా యస్.పి. డా.అజిత వేజెండ్ల, ఐపీఎస్.ఆదేశాల మేరకు, నెల్లూరు టౌన్ డి ఎస్ పి. పి సింధు ప్రియ మరియు నెల్లూరు రూరల్ డి ఎస్ పి. జి శ్రీనివాస రావు పర్యవేక్షణలో బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ సి ఐ. కె సాంబశివరావు, సి సి ఎస్. సిఐ.అశోక్ కుమార్ ఆద్వర్యం లో బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పి. విజయ్ శ్రీనివాస్ మరియు బాలాజీ నగర్ స్టేషన్ సిబ్బంది మరియు సి సి ఎస్ సిబ్బందిని రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో బాలాజీ నగర్ పరిధిలో శ్రీ కలికి కోదండ రామి రెడ్డి అనే వ్యాపారస్తుని వద్ద నమ్మకంగా, డ్రైవర్ గా పనిచేస్తూ వారి వద్ద నుండి రూ.2,10,00,000/- లు దొంగలించుకుని వెళ్ళిన కర్నాటక రాష్ట్రానికి చెందిన మహేష్ నాయక్ ను మరియు అతనికి సహాయపడిన అతని తండ్రి సోమా నాయక్ ను కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు జిల్లా, నంజంగుడు తాలుక, హల్లరే గ్రామం నందు అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ.1,96,29,000/- నగదు మరియు మారుతి షిఫ్ట్ కారు నెం. కె ఏ 18 ఎన్ 3994 ను స్వాదీన పరచుకున్నారు. ఈ కేసులో తేది.18.09.2025 న ముద్దాయి మహేష్ పారిపోవుటకు సహకరించిన ముద్దాయిలు సన్ననాయక రమేష్ మరియు బసవరాజ్ భరత్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10,00,000/- నగదు మరియు 2 కార్లను స్వాదీన పరచుకున్నారు.

అభినంధనలు: కేసును చేదించడాన్ని ఎంతో ప్రతిష్టాత్మ0కగా తీసుకుని, రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా ముద్దాయిలను అరెస్ట్ చేసి ప్రతిభ కనపరచిన నెల్లూరు టౌన్ . డి.ఎస్.పి. పి సింధు ప్రియ ని, నెల్లూరు రూరల్ డి.ఎస్.పి జి.శ్రీనివాస రావు బాలాజీ నగర్ సి ఐ. కె. సాంబశివ రావు ని, సి సి ఎస్ సి ఐ అశోక్ కుమార్ ని, SIs శ్రీ పి. విజయ్ శ్రీనివాస్, విశ్వనాథ్ రెడ్డి మరియు వారి సిబ్బంది హెచ్ సి ఎస్-కె.వి సుధాకర్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, రమేష్, వెంకట రావు PCS-శ్రీ హరి, తిరుపతి, సాయి కిషోర్, సురేష్ మొహమ్మద్ రఫీ, నాగ రాజ, లాజార్ సైబర్ వింగ్ కానిస్టేబుల్స్-కిషోర్ మరియు నవీన్ లను నెల్లూరు జిల్లా యస్.పి. గారు ప్రత్యేకముగా అభినందించారు.

## జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్పీ మల్కాజిగిరి ఇన్ చార్జి అందుగుల సత్యనారాయణ సహా పలువురు ఉద్యమకారులు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మనందరం ఆనాడు ఉద్యమంలో పనిచేశాం. రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్ గా నిలిచాం ఇప్పుడు మన ముందున్న లక్ష్యం ఒక్కటే సామాజిక తెలంగాణను సాధించుకోవాలి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు బాగుండాలి యువతరం, ఆడబిడ్డలు అందరూ బాగుండాలి. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నాం. పెట్టుకున్న కొత్త లక్ష్యం కోసం పాత ఉద్యమకారుల పునరేకికరణ జరుగుతోంది పాత శక్తులందరం కలిసిన సందర్భంగా మన పవర్ ఏంటన్నది తెలంగాణ సమాజం గమనిస్తది ఇలాంటి పునరేకికరణ ద్వారా సమాజానికి మంచి జరుగుతుంది. పాండురంగారెడ్డి అన్న డెడికేషన్ గురించి తెలంగాణ మొత్తం తెలుసు. ఆయన మీద ఎన్నో కేసులున్నాయి. ఆయన ఉద్యమంలో కీలకంగా ఉన్నారు.

- తమ్ముడు యాదయ్య చనిపోతే పాండురంగారెడ్డి చాలా ఎమోషనల్ అయ్యారు.
- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి.
- అలాంటి తను సామాజిక తెలంగాణ కోసం రావటం చాలా సంతోషం.
- ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో యాడ్ అవుతూ ఉన్నారు.




- వారందరినీ ఓపెన్ హార్ట్ తో వెల్ కమ్ చేస్తున్నాం.
- ఉద్యమకారులు కూడా ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పనిచేసేందుకు ముందుకు వస్తున్నారు.
- కళాకారులు కూడా తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరుతున్నారు.
- ముఖ్యంగా పేదల పక్షాన నిలవటమే జాగృతి ప్రధాన లక్ష్యం.
- కుత్బుల్లాపూర్ లో హైడ్రా పేదల ఇళ్లు కూల్చితే మొదట వారికి మద్దతుగా నిలిచింది జాగృతియే.
- పేదల పక్షాన పనిచేసే శక్తిగా తెలంగాణ జాగృతి ఎదుగుతుంది.
- జాగృతి లో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తాం

## బతుకమ్మ నాలుగో రోజు - నానబియ్యం బతుకమ్మ

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24 బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజున 'నానబియ్యం బతుకమ్మ'గా పేర్కొంటారు. నైవేద్యం కోసం మొదట బియ్యాన్ని కడిగి, నానబెట్టి, ఆ తర్వాత అరబెట్టి.. మెత్తగా పిండి చేస్తారు. అందులో పాలు, చక్కెర, నెయ్యి వేసి పాలకాయల్లా చిన్న ఉండలు చేస్తారు. వీటిని పచ్చిపిండి ముద్దలని పిలుస్తారు. శరదృతువులో వచ్చే అనేక పండుగల్లో పచ్చిపిండి ముద్దలు ప్రత్యేక నివేదనగా సమర్పిస్తారు. కొత్తగా వడ్లు వచ్చే కాలం కాబట్టి, బియ్యానికి కొదువ ఉండదు. పైగా ఇవంటే అమ్మకు ఎంతో



ప్రీతి. అందుకే, నానిన బియ్యంతో చేసిన పదార్థాలు నైవేద్యం పెడతారు.

# “విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్” ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్

విజయవాడ ఉత్సవ్‌లో తెలుగు భాష, సంస్కృతి వైభవాన్ని ప్రశంసించిన ఉపరాష్ట్రపతి
తెలుగు భాష సాహిత్యభరితం, సంగీతభరితం - అందుకే అందమైనది
నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజులు పూజించడం భారతీయుల అదృష్టం
మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయం
ఆంధ్రప్రదేశ్ విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి
వికసిత భారత్ కల కాదు నిజం అవుతోంది
సీఎం చంద్రబాబు నేతృత్వంలో వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు
ఉపరాష్ట్రపతి అయ్యాక తొలి అధికారిక పర్యటన విజయవాడకే
విజయవాడ ప్రజల ఆతిథ్యం హృదయాన్ని తాకింది
కనకదుర్గ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం
విజయవాడ ఉత్సవ్ కు శ్రీకారం చుట్టిన ఎంపీ కేశినేని శివనాథ్ పై ప్రత్యేక ప్రశంసలు.

**విజయవాడ, నివాస్ న్యూస్ సెప్టెంబరు 24**

విజయవాడ పున్నమి ఘాట్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ – 2025 లో ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ పాల్గొని, నగర ప్రజల మనసు హత్తుకునేలా ప్రసంగించారు.

ప్రారంభంలో అందరికీ “తెలుగు భాషలో నమస్కారం” చెప్పి తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉపరాష్ట్రపతి గారు, తెలుగు భాష అందం, సాహిత్యం, సంగీతం వైభవాన్ని ప్రశంసిస్తూ, “అందమైన తెలుగులో పాడిన పాటలు అద్భుతంగా ఉంటాయి. సాహిత్యభరితంగా, సంగీతభరితంగా ఉండటమే తెలుగు భాషను ప్రత్యేకం చేస్తోంది” అని అన్నారు. విజయవాడ ఉత్సవ్ మరిన్ని దశాబ్దాలు, శతాబ్దాలు కొనసాగాలని ఆకాంక్షించిన ఆయన, నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను గుర్తుచేశారు. “దేశవ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ఎంతో ప్రత్యేకం. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తితో పూజించే సంప్రదాయం భారతీయుల అదృష్టం. ఇది సాంప్రదాయానికి, సంస్కృతికి అద్దం పడుతోంది” అని పేర్కొన్నారు. మహిళా శక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి రెండూ లభిస్తాయి అని ఉపరాష్ట్రపతి చెప్పారు. విజయవాడ ప్రత్యేకతపై మాట్లాడుతూ ఆయన, “విజయవాడ హాటెస్ట్ సిటీ, కూల్ పీపుల్. రాబోయే రోజుల్లో విజయవాడ దేశంలోనే అభివృద్ధి చెందిన నగరంగా నిలవబోతోంది” అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై మాట్లాడుతూ, “విద్య, వైద్యం రంగాల్లో రాష్ట్రం ముందుకు సాగుతోంది. వికసిత భారత్ అనేది ఒక కల కాదు, అది నిజం. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తోంది. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య రంగాల్లో కూడా రాష్ట్రం విశేష పురోగతిని సాధిస్తోంది” అని అన్నారు. ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి అధికారిక పర్యటన విజయవాడకే రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆయన, “విజయవాడలో అద్భుతమైన గౌరవం లభించింది. ఇక్కడి సంప్రదాయాలు, సంస్కృతి దేశానికి గర్వకారణం. కనకదుర్గ అమ్మ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం నిక్షిప్తమై ఉంది” అని భావోద్వేగంగా తెలిపారు. మంత్రులు, అధికారులు అందరూ కలసి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి




చేయాలని కోరుతూ, రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక, ఉత్సవ వేదికపై గాయని గీతా మాధురి పాడిన పాటలను ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం, విజయవాడ ఉత్సవ్ లో పాల్గొన్న వేలాది మంది ప్రజల్లో ఉత్సాహాన్ని నింపగా, నగర అభివృద్ధి పై ఆయన విశ్వాసపూర్వక మాటలు హాజరైన వారందరిలో ఆనందాన్ని కలిగించాయి.

## శ్రీవారికి ఎక్కువసార్లు పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం నాకు దక్కింది.



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

బ్రహ్మోత్సవాల్లో 14 సార్లు పట్టువస్త్రాలిచ్చే అవకాశం కల్పించారు. చిన్నప్పటి నుంచీ వేంకటేశ్వరస్వామిని చూస్తూనే పెరిగా. నాకు ఎలాంటి కష్టం వచ్చినా వేంకటేశ్వరస్వామి ఆదుకున్నారు. వేంకటేశ్వరస్వామి దయ వల్లే ఎవరికైనా శాంతి, సౌభాగ్యం. హిందువులుండే ప్రతిచోటా వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉండాలి. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలి : సీఎం చంద్రబాబు

## శ్రీవారికి రూ.3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతం విరాళం





**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

తిరుమల, 2025 సెప్టెంబర్ 24 తిరుమల శ్రీవారికి విశాఖపట్నం చెందిన హిందుస్థాన్ ఎంటర్ప్రైజ్ ఎండీ పువ్వాడ మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు రూ. 3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతంను బుధవారం విరాళంగా అందజేశారు. వజ్రాలతో పొదిగిన ఈ స్వర్ణ యజ్ఞోపవీతం 3.860 కేజీల బంగారంతో ప్రత్యేకంగా తీర్చిదిద్దబడింది. ఈ మేరకు దాతలు ఈ కానుకను శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు కి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దాతలను అభినందించి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాష్ రెడ్డి, శ్రలాల్ నరేష్ కుమార్, శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

## ఏపీలో మళ్లీ భూకంపం!




**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ ప్రకంపనలు సంభవించా యి. ప్రకాశం జిల్లా ఒంగోలు లో స్వల్పంగా భూమి కపించింది. మంగళవారం అర్ధరాత్రి 2.22 గంటల సమయంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు. విజయ్ నగర్ కాలనీ, గాయత్రీ నగర్, వడ్డేపాలెం, భాగ్యనగర్, శ్రీరామపురం, సీఎస్ఆర్ శర్మ కాలేజ్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. స్థానిక ప్రజలు కొందరు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ భూప్ర కంపనలకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఏడాది మే నెలలో ఏపీలోని ప్రకాశం జిల్లాలో భూ ప్రకంపనలు సంభవిం చాయి. పొదిలి, దర్శి, మండ్లమూరు మండలాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఆ సమయం లో పలువురు స్థానిక ప్రజలు భయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు దర్శి నియోజక వర్గంలో గత ఏడాది డిసెంబర్ నెలలో వరుసగా నాలుగు రోజులపాటు భూ మి కంపించింది. గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో భూగర్భంలో మార్పులు కారణంగా భూమి కంపించి నట్లు ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్త లు గుర్తించారు. అయితే, భూగర్భంలో చిన్నచిన్న కదలికలు వచ్చిన సమయంలో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని గతంలో శాస్త్రవేత్త లు పేర్కొన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడి కీలక సూత్రధారి అరెస్ట్





**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది అమాయకుల ప్రాణం తీసేందుకు కారణమైన మారణహోమంలో మరో కీలక సూత్రధారిని జమ్మూ పోలీసులు అరెస్ట్ చేశారు. లష్కరే తోయిబా ఉగ్రవాది మహమ్మద్ కఠారియాను అదుపులోకి తీసకున్నారు. ఇతను ఉగ్రవాదులకు కావాల్సిన సామగ్రిని అందజేసినట్లు గుర్తించారు. పహల్గాం ఉగ్ర దాడికి పాల్పడిన వారిని వేటాడే క్రమంలో భద్రతా బలగాలు.. ఇతడిని అరెస్ట్ చేశారు.

## పి సి. ఘోష్ కమిషన్ రిపోర్టును క్వాష్ చేయాలని కోరిన హై కోర్టులో పిటిషన్ వేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 24 వివరణ ఇచ్చేందుకు తనకు 8b 8c నోటీసులు ఇవ్వలేదని పిటిషన్ లో తెలిపిన స్మితా సబర్వాల్ స్మిత సబర్వాల్ చర్యలను రిపోర్ట్ లో పేర్కొన్న పీసీ ఘోష్ కమిషన్ కాళేశ్వరం నిర్మాణాలపై స్మితా సబర్వాల్ రివ్యూ చేసిందన్న కమిషన్ బ్యారేజ్ లను సందర్శించిన పలు ఫోటోలను, సైతం రిపోర్ట్ లో పొందుపరిచిన కమిషన్ కొన్ని జిల్లాలు తిరిగి ఫీడ్బ్యాక్ ను ఎప్పటికప్పుడు అప్పటి సీఎంకు స్మిత సబర్వాల్ చేరవేసింది. సి ఎం ఓ స్పెషల్ సెక్రటరీ హోదాలో పలు సందర్భాల్లో స్మిత సబర్వాల్ మూడు బ్యారేజీలను సందర్శించింది. కాళేశ్వరం పై అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు జారీ చేయడంలో స్మిత సబర్వాల్ కీలక పాత్ర. నిజనిజాలను క్యాబినెట్ ముందు



పెట్టనందుకు స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని కమిషన్ రిపోర్ట్.

# నల్గొండ లిల్లీపుట్‌ను ఓడిస్తాం మంత్రి కోమటిరెడ్డి

బీఆర్ఎస్ నాలుగు ముక్కలు అయిందన్న కోమటిరెడ్డి
నల్గొండలో ఈసారి గెలుపు తమదేనని వ్యాఖ్య
గ్రామీణ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని కీలక ప్రకటన

**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24**

బీఆర్ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్తుపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే నాలుగు ముక్కలైందని, అది మునిగిపోయిన పడవ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో నల్గొండ ‘లిల్లీపుట్’ను కూడా ఓడించి తీరుతామని అన్నారు.

నల్గొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ పని పూర్తిగా అయిపోయిందని, దాని గురించి ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని అన్నారు.

ఈ సందర్భంగా నల్గొండ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన పలు హామీలు ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరిస్తామని కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు.

నల్గొండ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆయన అన్నారు.



# ఉచిత పథకాలు - రిజర్వేషన్లు దేశానికి బంధనా?

## ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ( సెప్టెంబర్ 24 ):

దేశం ఎదుగుదల అంటే కేవలం కాగితంపై రాసిన గణాంకాలు కాదు. ప్రతి ఇంటి పేదరికం తగ్గడం, ప్రతి మనిషి అవకాశాలను పొందడం, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండడం, ప్రతి విద్యార్థి జ్ఞానంతో ముందుకు సాగడం ం అదే నిజమైన వికాసం. ఈ సందర్భంలోనే ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చనీయాంశమయ్యాయి. ఆయన అభిప్రాయం ప్రకారం ం "ఉచిత పథకాలు, రిజర్వేషన్లు ప్రజలను బానిసలుగా తయారుచేస్తున్నాయి. దేశానికి నిజంగా అవసరం ఉన్నది ఉచిత విద్య, ఉచిత వైద్యం. అదే సరిపోతుంది."

రాజ్యాంగ ఉద్దేశ్యం – రిజర్వేషన్ల పునాది

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలోనే రాజ్యాంగం రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. ఉద్దేశ్యం ఒక్కటే ం శతాబ్దాలుగా వెనుకబడిన వర్గాలను సమానత్వపు పంథాలోకి తీసుకురావడం. కులం పేరుతో బంధింపబడినవారికి అవకాశాలు కల్పించడం. అంటే ఇది ఒక సామాజిక న్యాయం సాధనం.

వాస్తవ అనుభవం – లక్ష్యం చేరుకున్నామా?

అనేక పరిశోధనలు చెబుతున్నాయి ం రిజర్వేషన్ల వలన కొంతమంది విద్యా, ఉద్యోగ అవకాశాలను పొందారు. కానీ అదే సమయంలో సమాజంలో అంతర్–తరగతి అసమానతలు అలాగే మిగిలిపోయాయి.

క్రీమీ లేయర్ సమస్య: రిజర్వేషన్ల ప్రయోజనం నిజంగా అవసరమున్నవారికి కాకుండా, ఇప్పటికే అవకాశాలు పొందిన వారికే ఎక్కువగా వెళ్తోంది.

రాజకీయ వినియోగం:

రిజర్వేషన్లను వర్గాల మధ్య చిచ్చు పెట్టడానికి ఉపయోగించడం కూడా ఆగలేదు.

ప్రాథమిక అవసరాల నిర్లక్ష్యం: విద్య, ఆరోగ్యం వంటి మౌలిక రంగాల్లో ప్రభుత్వాల శ్రద్ధ తగ్గిపోవడమే జరిగింది.

చుంచు కుమార్ అభిప్రాయం – బానిసలుగా మార్చే వ్యవస్థ?

చుంచు కుమార్ అభిప్రాయం ప్రకారం:

"రిజర్వేషన్లు మనిషిని ఒక ప్రభుత్వ ఉద్యోగానికే పరిమితం చేస్తున్నాయి. మేధస్సు ఉన్నా, ప్రతిభ ఉన్నా, అతనికి ఆలోచన స్వేచ్ఛ ఇవ్వకుండా ఒక కట్టుబాటులో బంధిస్తున్నాయి. ఇలా చేస్తూ సమాజాన్ని ముందుకు నడపకుండా, వెనుకకు లాగుతున్నాయి."

ఇందులో ఒక వాస్తవం ఉంది. దేశం ఎదగాలంటే, ప్రతిభను కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కంట బంధించకూడదు. ప్రతిభను విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి ద్వారా పెంచితేనే నిజమైన వికాసం సాధ్యం అవుతుంది.

ప్రత్యామ్నాయ సూచన – పేద/ధనిక అనే రెండు వర్గాలే సరిపోతాయి

చుంచు కుమార్ ప్రతిపాదన ప్రకారం:

కులం, మతం పక్కన పెట్టాలి.

కేవలం పేద – ధనిక అనే రెండు వర్గాలే ఉండాలి.

ఆధార్/బిపిఎల్ ఆధారంగా పథకాలు ఇవ్వాలి.

ఈ ఆలోచన సరైన దిశలో ఉన్నా, జాగ్రత్తగా అమలు చేయాలి. ఎందుకంటే ప్రభుత్వ డేటాలో తప్పులు, లబ్ధిదారుల ఎంపికలో లోపాలు ఉన్నప్పుడు నిజంగా పేదలు వదిలిపోకుండా చూడాలి.

వేమన, కాళోజి మనకు నేర్పిన దారి

మన సాంస్కృతిక తత్వంలోనే ఈ సమస్యలకు సమాధానం ఉంది.

వేమన చెప్పినట్లుగా:

"గుణములే గనక లేని విద్యగలవాడైతే గుణములేనిది గోపురంబు బలహీనము."



(అర్థం: నిజమైన వికాసం గుణం, జ్ఞానం కలిగినప్పుడేబీ కేవలం కాగితపు అర్హతలతో కాదు.)

కాలోజి చెప్పినట్లుగా:

"బ్రతుకమ్మది పోరాటం, అబద్ధాలపై గెలుపు సత్యంతోనే సాధ్యం."

(అర్థం: న్యాయం కోసం సత్యపథంలో నిలబడి పోరాడితేనే సమాజం ముందుకు వెళ్తుంది.)

ముందడుగు – సమగ్ర మార్గం

1. రిజర్వేషన్లలో సంస్కరణలు – క్రీమీ లేయర్ కఠినంగా అమలు చేసి, నిజంగా వెనుకబడినవారికి మాత్రమే అవకాశాలు ఇవ్వాలి.
2. ఉచిత విద్య – ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ప్రైవేట్ స్థాయిలోనూ పోటీపడగల స్థాయికి చేరాలి.
3. ఉచిత వైద్యం – ప్రతి గ్రామం, ప్రతి బస్తీకి నాణ్యమైన ప్రభుత్వ ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి.
4. నైపుణ్యాభివృద్ధి – యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, కొత్త అవకాశాలు సృష్టించుకునేలా శిక్షణలు ఇవ్వాలి.
5. సామాజిక చైతన్యం – కులం, మతం పక్కన పెట్టి సమానత్వం అనే దిశలో ప్రజల ఆలోచన పెంచాలి.

దేశం బలంగా ఎదగాలంటే ఉచితాలు, రిజర్వేషన్ల బంధనం నుంచి బయటపడాలి. ప్రజల ఎదుగుదలకి ఉచిత విద్య, ఉచిత వైద్యం అనే రెండు శక్తివంతమైన ఆయుధాలే సరిపోతాయి. అదే దేశాన్ని బలంగా నిలబెడుతుంది, సమాజాన్ని సమానంగా చేస్తుంది.

"జ్ఞానం వెలుగిస్తే పేద, ధనిక అనే భేదం చెదిరిపోతుంది. ఆరోగ్యం బలపడితే దేశం దారిద్ర్యపు సంకెలల నుంచి బయటపడుతుంది."

ఇదే ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ చెప్పిన సందేశం.

# రంగారెడ్డి జిల్లాలో వ్యక్తి దారుణ హత్య?

రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24 రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మృతదేహం కనిపించడం తో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని మృత దేహం రక్తం మడుగులో పడి ఉంది. అతి కిరాత కంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసినట్లుగా పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించా రు. క్లూస్ టీ సాయంతో ఆధారాల సేకరిస్తున్నారు. వరుస హత్యాలతో స్థానికులు బెంబేలెత్తుతు న్నారు.అసలు హత్యకు గురైన వ్యక్తి ఎవరు? ఎందుకోసం హత్య చేశారు? హత్య చేసి ఇక్కడి వరకు తీసుకురావ లసిన అవసరం ఏంటి? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు కేసును చేదించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న




వరుస హత్యలతో ప్రజలు భయాం దోళనకు గురవుతున్నారు. కాగా గత కొన్ని రోజుల క్రితం నగరంలో మహిళల మృతదేహాలు కలకలం రేపిన సంగతి పాఠకులకు తెలిసింది.

# ఆధ్యాత్మిక ముసుగులో లైంగిక వేధింపులు కీచక స్వామిపై ఆరోపణలు... కేసు నమోదు

న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24 ప్రముఖ శ్రీ శారదా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్మెంట్ ఆశ్రమంలో లైంగిక వేధింపుల పర్వం వెలుగులోకి వచ్చింది. ఈ సంస్థ డైరెక్టర్ చైతన్యానంద సరస్వతిపై 17 మంది విద్యార్థినులు తీవ్ర ఆరోపణలు చేశారు. అశ్లీల సందేశాలు పంపడం, అనుచితంగా తాకడం వంటి ఫిర్యాదులు రావడంతో అతడిని డైరెక్టర్ పదవి నుంచి తొలగించి ఆశ్రమం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలోనూ మోసం, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితుడైన చైతన్యానంద సరస్వతి (అసలు పేరు పార్థసారథి) ప్రస్తుతం అజ్ఞాతంలో ఉ




న్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ కేసులో స్వామికి సహకరించిన ముగ్గురు మహిళా ఫ్యాకల్టీలను కూడా విచారిస్తున్నారు. ఈ సంఘటనతో ఆశ్రమం పరువు బజారున పడింది.

# గ్రూప్ 1 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24

గ్రూప్1మెయిన్స్ పరీక్షల ర్యాంక్ ల విషయంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించిం ది,దీంతో గ్రూపు1ర్యాంకర్లకు టీజీపీఎస్సీకి భారీ ఊరట లభించింది, ఈ నిర్ణయంతో గ్రూపు1నియామకాలకు లైన్ క్లియర్ అయింది,

గ్రూప్–1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం హైకోర్టు డివిజన్ బెచ్ విచారణ జరిపింది.

2011లో గ్రూప్–1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీం కోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్–1 నియామ కాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రూప్–1 పోస్టులు భర్తీ కాలేదా..? 2014 నుంచి అసలు గ్రూప్–1 రిక్రూట్మెంట్ జరగలేదా..? అని హైకోర్టు ప్రశ్నించింది. అసలు 2014 నుంచి టీజీపీఎస్సీ ఉనిలో ఉందా..? అని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్ ప్రశ్నించారు.



సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. గ్రూప్–1 ర్యాంకర్లకు ఊరటనిస్తూ నియామకాలు జరుపుకో వచ్చునని.. అయితే, ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్మెంట్ బోర్డుకు సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్–1 ర్యాంకర్లకు ఊరట లభించింది.

# ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 24

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు.. సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు.

స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ వద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు.

తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్?నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా.. సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని నివేదించినట్టు సమాచారం.

ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు గోప్యంగా ఉంచారు. బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీచేసిన అనంతరమే రిజర్వేషన్లు ప్రక్రియకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ, బుధ, లేక గురువారం విడుదల చేయనుంది.

మరోసారి ప్రభుత్వంతో సంప్రదించి ఎన్ని విడుతల్లో ఎన్నికలు నిర్వహించాలనే




దానిపై నిర్ణయం తీసుకొనున్నారు.అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ నెల 29న షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది, అక్టోబర్ రెండో వారంలో ఫస్ట్ విడత నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది, నవంబర్ 10 కల్లా సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

# పెళ్లి అయిన నన్ను టచ్ చేయలేదు రూ. 2 కోట్లు కావాలి భర్తను డిమాండ్ చేసిన భార్య


హైదరాబాద్ నివాన్ న్యూన్ సెప్టెంబర్ 24 బెంగళూరులో ఒక విచిత్రమైన కేసు వెలుగులోకి వచ్చింది. పెళ్లైన మూడు నెలల తర్వాత తొలి రాత్రి శారీరక సంబంధం పెట్టుకోలేదన్న కారణంతో భార్య తన భర్త నుంచి ఏకంగా రూ. 2 కోట్లు డిమాండ్ చేసింది. దీనికి ఆమె కుటుంబ సభ్యులు కూడా తోడయ్యారు. ఈ సంఘటనపై భర్త ప్రవీణ్ కె.ఎం. పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిక్‌మగళూరుకు చెందిన ప్రవీణ్.. మే 5న చందనను వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత ఈ జంట బెంగళూరులోని సప్తగిరి ప్యాలెస్‌లో నివాసం ఉంటున్నారు. పెళ్లి అయిన తర్వాత తొలి రాత్రి ప్రవీణ్ శారీరక సంబంధానికి నిరాకరించడంతో ఈ వివాదం మొదలైంది. దీనిపై చందన వైద్య పరీక్షలు చేయించుకోవాలని భర్తను కోరగా వైద్యులు ప్రవీణ్ శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, మానసిక ఒత్తిడి కారణంగా సమయం తీసుకోవాలని సలహా ఇచ్చారు.

2కోట్లు డిమాండ్......

మూడు నెలల తర్వాత చందన తన భర్తపై ఒత్తిడి పెంచి, పరిహారంగా రూ. 2 కోట్లు డిమాండ్ చేసినట్లు ప్రవీణ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆస్తి వివాదం నేపథ్యంలో ఆగస్టు 17న చందన కుటుంబ సభ్యులు ప్రవీణ్ నివాసంలోకి బలవంతంగా చొరబడి అతనితో పాటు బంధువులపై దాడి చేశారు. ఈ ఘటన తర్వాత ప్రవీణ్ గోవిందరాజ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పెద్దల పంచాయతీ.. దాడి

ప్రవీణ్ ఫిర్యాదు ప్రకారం.. పెళ్లి తర్వాత లైంగిక



సంబంధం పెట్టుకోలేదన్న కారణంతో చందన గొడవలకు దిగింది. కుటుంబాన్ని అవమానిస్తూ పరువు తీసే వ్యాఖ్యలు చేసింది. చందన బంధువులు కూడా పలుమార్లు ఇంట్లోకి చొరబడి బెదిరింపులకు పాల్పడ్డారని ప్రవీణ్ తెలిపారు. జూన్ 5న దాదాపు 15 నుండి 20 మంది బంధువులు ఇంట్లో పంచాయితీ నిర్వహించి, చందనకు రూ. 2 కోట్ల విలువైన ఆస్తిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారని తెలిపారు.

ఆగస్టు 17న చందన, ఆమె బంధువులు తనపై హింసాత్మకంగా దాడి చేశారని.. ఆస్తిని ధ్వంసం చేసి, ఇంట్లోకి రాకుండా అడ్డుకున్నారని ప్రవీణ్ ఆరోపించారు. దీనికి సాక్ష్యంగా సీసీటీవీ ఫుటేజ్, వైద్య నివేదికలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. చందనతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ తన ఫిర్యాదులో కోరారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

# దసరా మామూలు ఇవ్వలేదని నర్సుపై హిజ్రాల దాడి?

నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్24

నెల్లూరు జిల్లా కందుకూరు లో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. దసరా మామూళ్లు డిమాండ్ చేస్తూ కొందరు ట్రాన్స్ జెండర్లు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సుపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరా ల్లో రికార్డ్ అవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే.. కందుకూరులోని కోవూరు రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలోకి ఆరుగురు ట్రాన్స్‌జెండర్లు ప్రవేశించారు. అక్కడ విధుల్లో ఉన్న నర్సు వద్దకు వెళ్లి దసరా పండుగకు మామూలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే, ఆమె ఇచ్చిన డబ్బులు సరిపోలేదని ఆగ్రహంతో ఊగిపోయిన వారు, ఒక్కసారిగా ఆమెపై దాడికి దిగారు.నిందితులు మద్యం మత్తులో ఉన్నా రని, అసభ్య పదజాలంతో దూషిస్తూ నర్సు జుట్టు పట్టుకుని లాగి, ఆమె బట్టలు చించివేసి అమా నుషంగా ప్రవర్తించారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ అరాచకంతో ఆసుపత్రి లో భయానక



వాతావరణం నెలకొంది.ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు. దాడికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇటీవల కాలంలో హిజ్రాల ఆగడాలు మితిమీరిపోతున్నాయని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.